నీలగిరి నిత్యపద్యం

**ఆటవెలది**

సంతసంబు మనకు సంబంధములునెల్ల
శాశ్వతమ్ముగాదు సంపదలను
స్వార్థబుద్ధి విడిచి సాటివారికెపుడు
సాయమెపుడు జేయ సర్వశుభము

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్)
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక 10 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | జూలై 09, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00




## నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

**- ఎయిమ్స్‌పై సమీక్షించనున్న మంత్రి**

**హైదరాబాద్,జూలై 8 :** కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరా రైంది. గురువారం ఉదయం 10:55 నిమిషాలకు శంషా బాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు

మిగతా2లో...

## గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

**● ఖమ్మం జిల్లాలో ఏర్పాటుపై సిఎంతో చర్చలు ● రేవంత్‌తో భేటీ అయిన గోద్రెజ్ ప్రతినిధులు**



**హైదరాబాద్,జూలై 8 :** తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గా÷-డ్గ÷న్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గా÷-డ్గ÷న్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది.

మిగతా2లో...



## 20 నుంచి 22 వరకు బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

**అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలపై మంత్రి సురేఖ సమీక్ష**

**హైదరాబాద్,జూలై 8 :** నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేయాలని అధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జులై 20 నుంచి 22 వరకు ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవాలు జరుగుతాయని వివరించారు. జులై 20 సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవంతో ఈ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.బల్కంపేట ఎల్లమ్మ దర్శనం అష్టాదశ శక్తిపీఠాల దర్శనంతో సమానమని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బోనాల జాతర, కళ్యాణోత్సవ పోస్టర్లను మంత్రి కొండా సురేఖ

మిగతా2లో...

## తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

**● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం ● 2013 లోనే సింగరేణికి అధికారికంగా కేటాయింపు ● మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి**



**హైదరాబాద్,జూలై 8 :** సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు.

మిగతా2లో...

## నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

**- ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు**

2లో

## విజయమ్మతో కలిసి వైఎస్సార్‌కు జగన్ నివాళి..!!



**అమరావతి,జూలై 8 :** మాజీ సీఎం జగన్ తన తండ్రి వైఎస్సార్ కు నివాళి అర్పించారు. వైఎస్సార్ జన్మదినం సందర్భం గా కుటుంబ సభ్యులతో కలిసి జగన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ.. భారతి సహా పలువురు పార్టీ నేతలు జగన్ తో కలిసి నివాళి అర్పించారు. వైఎస్సార్ తీసుకొచ్చిన సంస్కరణలు..అమలు చేసిన పథకాలను పార్టీ నేతలు ప్రస్తావించారు. జగన్ పులివెందులలో రెండో రోజు పర్యటన కొనసాగుతోంది.మాజీ సీఎం జగన్ ఇడుపులపాయలో

మిగతా2లో...

## చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

- చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు
- దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా..?
- తుమ్మిడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు
- క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు
- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,జూలై 8 :** గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాలీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్కరోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయ వచ్చన్నారు.

మిగతా2లో...




## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

**రూ.12 కోట్లతో నాగర్‌కర్నూల్ నూతన బస్ స్టేషన్‌కు శంకుస్థాపన**

**నాగర్‌కర్నూల్-వనపర్తి మధ్య ఆర్టీసీ సర్వీసుల ప్రారంభం**

**ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకొచ్చాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**నాగర్‌కర్నూల్,జూలై 8 :** రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి

మిగతా2లో...

## ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

- సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- బిజెపి నేతలతో కలసి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ



**న్యూఢిల్లీ,జూలై 8 :** ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దుష్ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైందని ధ్వజమెత్తారు.బుధవారం) కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రికి బీజేపీ నేతలు విజ్ఞాపనపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ బీజేపీ కిసాన్ మోర్చా నేతలు

మిగతా2లో...

# ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాము చేపట్టిన రైతుగోస ఉద్యమం తర్వాత ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ వేగవంతం చేసి ఈఅఎకి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్‌లో సరైన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరిస్తే ఈరోజు వరకు 13 నుంచి 14 శాతం బియ్యం కూడా ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. 2024-26 ఖరీఫ్ సీజన్‌లోని బియ్యం ఇంకా ఈఅఎకి చేరలేదని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇదేవిధంగా వ్యవహారం చారని చెప్పుకొచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ఔఅఆఅ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలు ఇస్తోందని వివరించారు. 2024-26లో రూ.37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చామని వెల్లడించారు. 2026-27లో కూడా సుమారు రూ.23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ధర్నా చేయాలని.. వాస్తవాలు చెబుతామని అన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల ధాన్యం ఉత్పత్తి స్థాయికి తగ్గట్లుగా మౌలిక వసతులు పెంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యంలో 70 శాతం నిధులను కూడా కేంద్రమే ఇస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంట సేకరణ విషయంలో 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము చేపట్టిన రైతు గోస ద్వారా రైతుల ఆందోళనను స్వయంగా చూశామని తెలిపారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశామని అన్నారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరించినందకు కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2013-14లో అప్పటి యూపీఏ- 2లో కాంగ్రెస్ ప్రభుత్వం 24.32 లక్షల మెట్రిక్ టన్నులనూ మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేసిందని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో కేందప్రభుత్వం 146.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కొన్నదానికంటే 6 రెట్లు ఎక్కువగా మోదీ హయాంలో కొనుగోలు చేశామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వరికి రూ.2369 ఓ÷ూఖ చెల్లిస్తున్నామని, కాంగ్రెస్ హయాంలో వరికి రూ.1300 ఓ÷ూఖ ఇచ్చిందని తెలిపారు. వడ్ల కొనుగోలుకు రూ.34891 కోట్లని తెలంగాణలో ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన తాము నిలబడతామని మాటిచ్చారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్రం చేస్తే మర ఆడించి బియ్యం పంపడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఎందుకు పడుతోందని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

# నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

## ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు

**న్యూఢిల్లీ,జూలై 8** నీట్-యూజీ పరీక్ష వివాదంపై ఇంకా కొనసాగుతుండగానే యూజీసీ-నెట్ సోషియాలజీ ప్రశ్నపత్రంపై మరోసారి లీక్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూజీసీ-నెట్ పరీక్షకు ముందు 100 పేజీల పీడీఎఫ్ ఒకటి బయటకు వచ్చిందని రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అందులో సుమారు 90 ప్రశ్నల వరకు ఒరిజినల్ సోషియాలజీ క్వశ్చన్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలాయన్నారు. ఈ ప్రశ్నపత్రం బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లో సుమారు రూ.2.25 లక్షలకు అమ్ముడుపోయిందని ఆయన ఆరోపించారు. ఇదే నెట్‌వర్క్ సీఎస్ఐఆర్-నెట్,



హెచ్‌టీఈటీ, ఏడీఏ వంటి పరీక్షల ప్రశ్నపత్రాలను కూడా సరఫరా చేస్తోందనీ రాహుల్ పేర్కొన్నారు. గత జూన్ 30న జరిగిన ఈ ప్రశ్నపత్రం పరీక్షకు ముందే లీకైందని వచ్చిన మీడియా కథనాలనూ ప్రస్తావించారు రాహుల్. కాగా.. రోహ్‌తక్(హరియాణా)లో ఇద్దరు విద్యార్థి నాయకులు ఓ వీడియోనూ పోస్ట్ చేస్తూ.. పరీక్షకు ముందే బోధించిన 2 ప్రశ్నపత్రాల సెట్లలో ఒకటి అసలు దానితో సరిపోలుతోందని పేర్కొన్నారు. కాగా.. ఈ పరీక్షకు హాజరైన పలువురు అభ్యర్థులు ప్రశ్నపత్రంలో అనేక అక్షర, వ్యాకరణ దోషాలు సహా క్లారిటీలేని ప్రశ్నలున్నాయనే వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించి కొందరు పలు ఉదాహరణలను కూడా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ముఖ్యమైన సామాజిక శాస్త్రవేత్తల పేర్లను తప్పుగా ముద్రించడం సహా సంబంధంలేని ప్రశ్నలను అడిగారని వారు పేర్కొన్నారు. మొత్తం 150 ప్రశ్నల్లో కనీసం 67 ప్రశ్నలు గతంలో నిర్వహించిన 2024 పరీక్షలో వచ్చిన వాటితో పోలి ఉన్నాయని, కనీసం బహుళైచ్ఛిక ప్రశ్నల సమాధానాల క్రమమూ మారలేదని ఆరోపించారు. అయితే.. ఈ ఆరోపణలపై జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందనా రాలేదు.

# తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు.తాడిచెర్ల-2 బ్లాక్‌కు సంబంధించిన అసలు చరిత్రను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ముందుంచారు. 2021 లోనే తాము మైనింగ్ లీజుకు సిద్ధమయ్యామని చెప్తూ సింగరేణి యాజమాన్యం కేంద్రానికి దరఖాస్తు చేసుకుందన్నారు. కానీ, ఆ మైనింగ్ లీజుకు ఆమోదం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుతూ ఇప్పటి వరకు ÷ళ్లైను పెండింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కంపెనీకి లీజు ఇవ్వకుండా ఇలా ఆపడం సరికాదని తానే స్వయంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. 2024 మార్చి లో అప్పటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, ఈ బ్లాక్‌కు సంబంధించిన పూర్వపరాలన్నింటినీ వివరించామని తెలిపారు. ఆ తర్వాత స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వినతి పత్రం కూడా సమర్పించారని గుర్తుచేశారు. ఈ మైనింగ్ లీజు ఇవ్వకపోతే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోతుందనే వాస్తవాన్ని కేంద్రం ముందు ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పోరాడి ఆ అనుమతులు తెచ్చుకుందని స్పష్టం చేశారు. అదంతా దాచేసి, ఎప్పుడో ఉన్నదానికే తామే కేటాయించామని కేంద్రం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ఎండగడుతూ.. 2022 లో కోయగూడెంలోని బ్లాక్-3 ని కేంద్రం వేలంలో పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు.

# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు.మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్దానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్దాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్దాలు చెప్పారని.. అనుమతు లుంటే త్తటెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు.

# విజయమ్మతో కలిసి వైఎస్సార్‌కు జగన్ నివాళి..!!

(మొదటి పేజీ తరువాయి)

తన కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ కు నివాళి అర్పించారు. వైఎస్సార్ 77వ జన్మదినం సందర్భంగా తల్లి విజయమ్మ, భారతి సహా పలువురు కుటుంబ సభ్యులు ఇడుపులపాయకు చేరుకున్నారు. రెండు రోజులుగా పులివెందులలో ఉన్న జగన్ ప్రజాదర్బార్ నిర్వహించారు. పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. టెట్ పరీక్ష పైన పలువురు ఉపాధ్యాయులు జగన్ ను కలిసారు. ఈ సమస్య పైన కేంద్రంతో చర్చిస్తామని జగన్ హామీ ఇచ్చారు. అవినాశ్ రెడ్డి సహా పార్టీ నేతలతో స్థానిక అంశాల పైన చర్చించారు. వారికి కీలక దిశా నిర్దేశం చేసారు. స్థానిక ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని.. కేడర్ మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక, ఈ రోజు ముఖ్య నేతలతో కలిసి ఇడుపులపాయకు వచ్చారు.తల్లి విజయమ్మ...కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన జగన్.. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ సైతం ఇందులో పాల్గొన్నారు. జగన్ ను విజయమ్మ ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. తరువాత ఇడుపులపాయలో ముఖ్యులతో జగన్ సమావేశమయ్యారు. పులివెందులతో సహా రాష్ట్రంలోని అంశాల పైన చర్చించారు. ఇక, వైఎస్సార్ జన్మదినాన్ని వైసీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పార్టీ ప్రధాన కార్యాలయంలోనూ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వైఎస్సార్ జన్మదిన వేడుకలు కొనసాగుతున్నాయి. వైఎస్సార్ సేవలను గుర్తు చేసుకుంటున్నారు.

# గోద్రెజ్ అధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని

ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

(మొదటి పేజీ తరువాయి)

ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

# 20 నుంచి 22 వరకు బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జులై 21న వైభవంగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. జులై 22న సాయంత్రం ఘనంగా రథోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులు, సిబ్బందిని మంత్రి ఆదేశించారు.

వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సేవలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు సురేఖ. పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేయాలని అన్నారు. ట్రాఫిక్ మళ్లింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పరిశుభ్రత, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి ఏర్పాట్లు పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు స్పష్టం చేశారు. వైద్య శిబిరాల ఏర్పాటు, 108 అంబులెన్స్‌లతోపాటు అత్యవసర వైద్య బృందాలనూ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వరకు కొత్తగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, అక్కడి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఇప్పటివరకు 320 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, సుమారు రూ.11,371 కోట్ల మేర ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడి, పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన దురదృష్టకర పరిస్థితులను రాష్ట్రం చూసిందన్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం కేవలం మూడు రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించిందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త బస్సును కూడా కొనుగోలు చేయలేదని, ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఆర్టీసీని ఆపరేషనల్ నష్టాల నుంచి లాభాల దిశగా తీసుకువచ్చామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంతో పాటు బాండ్లు, డీఏలు విడుదల చేశామని, కారుణ్య నియామకాలు చేపట్టి కొత్త ఉద్యోగాల భర్తీ ప్రారంభించామని చెప్పారు. కొత్త బస్సుల కొనుగోలు కూడా కొనసాగుతోందన్నారు. గతంలో విధుల నుంచి తొలగించబడిన ఉద్యోగులను తిరిగి సేవల్లోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ సుమారు 30 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్లలో బస్సులు నడుపుతూ ప్రతిరోజూ అదనంగా 7 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని, అవసరమున్న ప్రాంతాల్లో మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తోందని, గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహిళలకు చీరల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని సాధికారత దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

# పోడు భూములపై సాగు కొనసాగించనివ్వాలని రైతుల వినతి



**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి అటవీ ప్రాంతంలో పోడు భూములను గత 30 ఏళ్లుగా సాగు చేస్తున్నామని, ఇకపై అటవీ అధికారులు అడ్డుకోవద్దని బాధిత రైతులు కోరారు.అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వారు ఎఫ్.ఆర్.ఓ కిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్న తమపై దౌర్జన్యంగా అడ్డుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు.తమ భూములను సాగు చేసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని, అవసరమైతే సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకుడు టి. రాజలింగం, బాధిత గ్రామస్తులు పాల్గొన్నారు.

# తడి--పొడి చెత్త బుట్టల పంపిణీ



**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బాదం కుర్తి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు తడి--పొడి చెత్త బుట్టలను సర్పంచ్ రోహిత శ్రీనివాస్, కార్యదర్శి సురేందర్ పంపిణీ చేశారు.ప్రతి ఇంటికి రెండు బుట్టలు అందజేసి, ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని సూచించారు. పరిశుభ్రత కోసం ఈ చర్యలు చేపట్టామని సర్పంచ్ తెలిపారు.రోడ్డుపై చెత్త వేస్తే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరిమానా విధిస్తామని కార్యదర్శి హెచ్చరించారు. వర్షాకాలంలో చెత్త వలన వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని, ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రజలను సర్పంచ్ కోరారు.గ్రామం మొత్తం పరిశుభ్రమైన వాతావరణంలో ఉండేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# దళిత కాలనీలో సమస్యలపై సర్వే



**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపాలిటీలోని గాంధీనగర్ దళిత కాలనీలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, రైతు సంఘం కార్యదర్శి నాగేల్లి నర్సయ్య, మండల అధ్యక్షుడు పానగంటి నరేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు చింతలపల్లె శంకర్, ఇతర నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.కాలనీలో 600కు పైగా ఓట్లు ఉన్నప్పటికీ రేషన్ షాపు లేకపోవడం వల్ల ప్రజలు శాంతినగర్‌కి వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోందని, రహదారి ఇరుకుగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు పెన్షన్ పొందలేకపోతున్నారని, ఇందిరమ్మ ఇండ్లకు నోచుకోని పేదలు ఉన్నారని పేర్కొన్నారు.ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించి రేషన్ షాపు ఏర్పాటు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన కార్యక్రమాలు



**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణంలోని వివిధ వార్డుల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏడవ వార్డులో కౌన్సిలర్ నిమ్మల రమేష్ ఆధ్వర్యంలో పద్మావతి నగర్‌లో క్యాంపు ఏర్పాటు చేసి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడం, సవరణలు, కొత్తగా 18 ఏళ్లు నిండిన వారి నమోదు విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు 9వ వార్డులో బూత్ నంబర్లు 239--242--243ల్లో ఎస్ఐఆర్ ఫారాల నింపుదల కార్యక్రమం జరిగింది. బి.ఎల్.ఓలు, వార్డు అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.అదే విధంగా 11వ వార్డులో రాజీవ్ నగర్ అంగన్వాడీ సెంటర్‌లో ప్రత్యేక శిబిరం గురువారం నిర్వహించనున్నట్లు కౌన్సిలర్ రాజుల సత్యం తెలిపారు. బి.ఎల్.ఏ, బి.ఎల్.ఓ బృందాలు ప్రజలకు పూర్తి సహాయం అందించనున్నాయి. అధికారులు ప్రజలందరూ సకాలంలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**కరీంనగర్/హుస్నాబాద్/పెద్దపల్లి, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కరీంనగర్, హుస్నాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు.కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పోరాటస్ఫూర్తి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆదర్శమని, ఆయన సంక్షేమ పాలన రాష్ట్రానికి చిరునామాగా నిలిచిందని అన్నారు.హుస్నాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ హుస్నాబాద్ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసి, ఆయన ప్రారంభించిన గౌరవెల్లి ప్రాజెక్టులు, విద్యా సంస్థలు, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. పేదలకు ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, విద్యార్థులకు ఫీజు రీయింబ ర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ఆయన ప్రజానాయకుడిగా నిలిచారని కొనియాడారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన సేవలను స్మరించారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ రహదారి, ఔటర్ రింగు రోడ్డు వంటి పథకాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలు, సంక్షేమ భావజాలం నేటికీ ప్రజలకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాసేవకు అంకితమవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు.

# నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ ఉపప్రాంత కార్యాలయం సమక్షంలో వృక్షారోపణ కార్యక్రమం






**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ ఉపప్రాంత కార్యాలయం ఆధ్వర్యంలో వృక్షారోపణ కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్, సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గోవర్ధన శ్రీనివాసరావు, కార్పొరేటర్ మేకల వెంకటేష్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, ఏసీపీ మాధవి, సీఐ కరుణాకర్, ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వృక్షారోపణతో పాటు వైఎస్సార్ జయంతి వేడుకలు పర్యావరణ పరిరక్షణ, ప్రజాసంక్షేమం పట్ల అవగాహన కల్పించాయని నిర్వాహకులు తెలిపారు.

# ఎమ్మెల్యే విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచులు

**సుల్తానాబాద్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె గట్టయ్య, కనుకుల గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమార్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సర్పంచులు చేరడం అభినందనీయమని అన్నారు. రూ.100 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం సహా పలు అభివృద్ధి పనుల్లో వీరి సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతు భరోసా నిధుల విడుదలపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**కరీంనగర్/అమ్రాబాద్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా కరీంనగర్, అమ్రాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కరీంనగర్ కొత్తపల్లి మండలం బావాపేట్ గ్రామంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచారు. రైతులను శాలువాలతో సన్మానించారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.12,000 చొప్పున పెట్టుబడి సాయం అందించడం రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని నాయకులు పేర్కొన్నారు.అమ్రాబాద్‌లో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి సంబరాలు జరిపారు. రైతుబంధు నిధులను సకాలంలో విడుదల చేయడం రైతులకు అండగా నిలుస్తోందని నేతలు అన్నారు. అదే సమయంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని కూడా ఘనంగా నిర్వహించారు. ఇక విద్యారంగ సమస్యల పరిష్కారానికై జూలై 10న చలో ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఫీజుల నియంత్రణ, పాఠ్యపుస్తకాల పంపిణీ, ఖాళీ పోస్టుల భర్తీ, మధ్యాహ్న భోజనానికి నిధుల పెంపు వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విద్యార్థి నాయకులు కోరారు.రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో



ఆనందం నెలకొనగా, విద్యార్థి సంఘాలు విద్యా సమస్యల పరిష్కారానికి ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి.

## పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుంది





**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండలంలోని దిరవార్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ నుండి సర్పంచ్ చింతల మల్లేష్, ఉప సర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్ గ్రామ వివో, డ్వాక్రా మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటిని చెట్లుగా పెంచే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, వ్యాధులు నివారించవచ్చని ఆయన అన్నారు. అదే రోజు బావాపూర్ కె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి హరితహారం కార్యక్రమంలో భాగంగా 20 మొక్కలు నాటారు. ప్రధాన ఉపాధ్యాయుడు పి. సంతోష్ మాటాడుతూ, విద్యార్థులు తమ ఇళ్లలో కూడా మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని సూ చించారు.గ్రామాలు, పాఠశాలల్లో జరుగుతున్న ఈ హరితహారం కార్యక్రమాలు పచ్చదనాన్ని పెంచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## జూలై 10న చలో ప్రజా భవన్ ముట్టడి యుఎస్ఎఫ్ఐ




**అమ్రాబాద్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యారంగ సమస్యల పరిష్కారానికి జూలై 10న చలో ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి సయ్యద్ తెలిపారు. అచ్చంపేటలో పలు ప్రైవేట్ కళాశాలలో పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని కార్పొరేట్ మయం చేస్తూ విద్యార్థులను చదువులకు దూరం చేసే విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని, పెండింగ్ పాఠ్యపుస్తకాలు, దుస్తులు, స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు.జూలై 10న జరగనున్న ప్రజా భవన్ ముట్టడిలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ కమిటీ నాయకులు సమీర్, నవీన్, జస్వంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ - ఎస్ఎఫ్ఐ




**పెద్దపల్లి, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, విద్యార్థుల భవిష్య త్తును కాపాడేందుకు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆర్ల సందీప్, ప్రశాంత్ తెలిపారు.వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో వేల సంఖ్యలో టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉండటం, మౌలిక వసతుల లేమి, స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రిని ఇప్పటికీ నియమించకపోవడం ప్రభుత్వ నిర్ల క్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేస్తూ, విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. జూలై 10న జరగనున్న రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలను పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరేష్, అభివర్ధన్, రాజ్‌కుమార్, సురేష్, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాన్యూల్స్ ఇండియాలో 27 మందికి ఉద్యోగావకాశం



**పెద్దపల్లి, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 37 మందిలో 27 మంది ఎంపికయ్యారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు జూలై 22 నుంచి హైదరాబాద్‌లో మూడు నెలల పాటు ఉచిత భోజనం, వసతితో కూడిన ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఉన్నత విద్యకు కూడా సహకారం అందిం చనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూ చిస్తూ, ఎంపికైన వారిని అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలను జిల్లాకు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాధికారులు, యువజన--క్రీడల అధికారి, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ నల్ల మనోహర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరికలు



**సుల్తానాబాద్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ నగర్‌కు చెందిన పలువురు నాయకులు, యువకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు.30 మందికి పైగా నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీ కండువాలు కప్పించుకున్నారు.ఈ సందర్భంగా నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, దేశాభివృద్ధే బీజేపీ లక్ష్యమని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీజేపీని మరింత బలపరచి ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. బుధవారం 12వ వార్డులో శానిటేషన్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి, 1వ వార్డు సుగ్లాంపల్లిలో మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సెంటర్ లైటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి సుల్తానాబాద్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉపాధి అవకాశాల కల్పనలో కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరు దు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ టి. రమేష్, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆర్య జనని అవగాహన సదస్సు



**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శిశువు పరిపూర్ణ వికాసానికి తల్లికున్న సత్సంస్కారమే బిడ్డ పాలిట వరమని డాక్టర్ ఎడవల్లి శైలజ అన్నారు. కరీంనగర్ వైశ్య భవన్‌లో ఆర్య జనని పేరుతో గర్భిణీ స్త్రీలకు ఉచిత అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ఆలోచనలు, మాటలు, మానసిక స్థితి శిశువును ప్రభావితం చేస్తాయని, గర్భంలోనే సంస్కారం అందితే బిడ్డ మహోన్నత వ్యక్తిగా ఎదుగుతాడని పేర్కొన్నారు. మధురమైన సంగీతం, సమతుల ఆహారం, యోగాసనాలు తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు.స్వామి శితికంఠానంద మహారాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ఉత్తమ తల్లిగా రూపుదిద్దుకొని శిశువును సద్గుణ సంపన్నుడిగా తీర్చిదిద్దడమే ఆర్య జనని లక్ష్యమని అన్నారు. ట్రస్ట్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అనుపమ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి మనోశరీరాలపై ప్రభావం చూపే పరిసరాలు, ఆహారం, కుటుంబ వ్యవస్థ గర్భస్థ శిశువు ఎదుగుదలకు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డాక్టర్ విజయేంద్ర రెడ్డి, జిల్లా మహిళ సంక్షేమాధికారి ఎం. సరస్వతి పాల్గొన్నారు. దాదాపు 800 మంది గర్భిణీ స్త్రీలు హాజరయ్యారు.

## ఘనంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యారంగానికి గత 36 సంవత్సరాలుగా విశేష కృషి చేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి జన్మదినాన్ని జిల్లా వ్యాప్తంగా అభిమానులు అట్టహాసంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపజేసి, దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో స్థానం సంపాదించడంలో ఆయన పాత్ర అపారమని పేర్కొన్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నరేందర్ రెడ్డి నేడు తెలంగాణ విద్యారంగానికి ఐకాన్‌గా నిలవడం ఆయన కృషికి ప్రతిఫలమని అన్నారు.జిల్లాలో వివిధ ప్రదేశాల్లో కేక్ కటింగ్, అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్, బస్టాండ్, చింతకుంట, దేశ్రాజపల్లి ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.నరేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను సాధించాలని అభిమానులు ఆకాంక్షించారు.

## మానవత్వంతో అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన మున్సిపల్ చైర్మన్



**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న అపార్ట్మెంట్‌లో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందగా, సంప్రదాయం ప్రకారం గోదావరి నది తీరం వద్ద అంత్యక్రియలు జరిపే బాధ్యతను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ స్వయంగా తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ తొడసం ఇందిరా, ఎస్సై రాహుల్ గైక్వాడ్, బీజేపీ నాయకులు కొండవేణి రమేష్, దాసరి శ్రీనివాస్, దానపెల్లి సుధాకర్, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.అనాధ శవానికి అంత్యక్రియలు జరిపించడం ద్వారా మానవతా విలువలను నిలబెట్టిన మున్సిపల్ చైర్మన్ చర్యను ప్రజలు ప్రశంసించారు.

## జూనియర్ కళాశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ




**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొత్త మరుగుదొడ్ల నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మల రమేష్ బుధవారం భూమి పూజ చేశారు. రూ.2.50 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న ఈ మరుగుదొడ్లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, నాయకులు అమానుల్లా ఖాన్, జూని కుమార్, సురేష్, రాజు, సుధీర్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వివో భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ చింతల మల్లేష్




**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ మండలంలోని దిల్వార్పూర్ గ్రామపంచాయతీలో మంజూరైన వివో భవనానికి సర్పంచ్ చింతల మల్లేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. రాజరాజేశ్వర స్వామి, బద్దిపోశవ్వ దేవాలయం ఆవరణలో గల ఖాళీ స్థలంలో నిర్మాణం చేపట్టనున్నారు. భవనానికి రూ.20 లక్షల నిధులతో నిర్మాణం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోరగంటి రాజేశ్వర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కామాజీ కిషన్, సంతోష్ గౌడ్, బండి లక్ష్మీపతి, కుమ్మరి రాములు, జగన్నాథం రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న జరుగనున్న మహాలక్ష్మి పండుగ



**ఖానాపూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయంలో ఈనెల 10న పండుగ జరగనుందని గ్రామ అభివృద్ధి కమిటీ ప్రకటించింది. గోదావరి తీరంలోని పచ్చని పంట పొలాల మధ్య వెలసిన మహాలక్ష్మి తల్లి పండుగను అన్ని కుల సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గంగపుత్రులు సంప్రదాయ పద్ధతిలో మేళతాళాలతో, పోతరాజుల నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి మహాలక్ష్మి తల్లికి పట్టు వస్త్రాలు, అభరణాలు, ఒడిబియ్యం సమర్పించనున్నారు. పద్మశాలి మహిళలు మొక్కులు చెల్లించి పంటలు, పశువులు సమృద్ధిగా ఉండాలని ప్రార్థిస్తారు.ఏటాలను బలిచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి మహాలక్ష్మి తల్లి కృపకు పాత్రులు కావాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

# ఓటరు జాబితా సవరణపై పార్టీ శ్రేణులకు కవ్వంపల్లి దిశానిర్దేశం



**మానకొండూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంలో లోపాలను గుర్తించి వెంటనే సరిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు సూచించారు. బుధవారం ఆయన బీఎల్ఏలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా--రాష్ట్ర స్థాయి నాయకులతో జూమ్ సమావేశం నిర్వహించారు. అర్హుల పేర్లు తొలగించకుండా, అనర్హుల పేర్లు చేరకుండా జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అక్షర దోషాలు, చిరునామా, ఫోటో తప్పులు, డూప్లికేట్ ఎంట్రీలు, మృతుల పేర్లు, షిఫ్ట్ అయిన వారి పేర్లు వంటి లోపాలను ఫారం 6,7,8 ద్వారా సరిచేయాలని సూచించారు. ఇది కేవలం ఓటరు జాబితా కాదు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పునాది అని ఆయన స్పష్టం చేశారు. సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఎల్ఏల కోఆర్డినేటర్ బండారి రమేశ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, బొడ్డు సునిల్, లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హక్కుల కోసం చేసిన పోరాటానికి ఫలితం దక్కింది ఎంపీ వంశీ కృష్ణ



**పెద్దపల్లి, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సింగరేణి సంస్థ హక్కుల పరిరక్షణ కోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ గడ్డం తెలిపారు. తాడిచెర్ల కోల్ బ్లాక్--2ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు కేటాయించాలని కేంద్రంపై నిరంతరం ఒత్తిడి తీసుకొచ్చామని, పార్లమెంట్‌లో ప్రశ్నలు లేవనెత్తి కార్మికుల గొంతుకగా నిలిచామని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కోల్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంస్థ బలోపేతానికి, తెలంగాణ అభివృద్ధికి కీలకమని ఎంపీ అన్నారు. ఈ నిర్ణయంతో వేలాది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఇది కేవలం కోల్ బ్లాక్ కేటాయింపు కాదు, సింగరేణి కార్మికుల పోరాటానికి దక్కిన విజయం అని వంశీ కృష్ణ గడ్డం స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన మేయర్



**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా, పారిశుధ్య సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణ పనులు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. 21వ డివిజన్‌లో వెంకటేశ్వర స్వామి దేవస్థానం రోడ్డులో సీసీ రోడ్డు, డ్రైన్, వాటర్ పైపులైన్ పనులను మేయర్ ప్రారంభించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. 9వ డివిజన్ కోతి రాంపూర్‌లో కొత్త సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు వరాల నరసింగం, బండ రమణారెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ మీ కోసం కార్యక్రమం



**రామడుగు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వెలిచాల గ్రామంలో బుధవారం పోలీస్--మీ కోసం అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకమని, రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో మరో 700 కెమెరాలను అమర్చే లక్ష్యముందని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమ్స్ వల్ల యువత ఎదుర్కొంటున్న సమస్యలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహవీర్ పథకం ద్వారా బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చితే ప్రభుత్వం రూ.25 వేల సహాయం అందిస్తుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్, రామడుగు ఎస్సై రాజు, స్థానిక సంపంచ్ వీర్ల నర్సింగ రావు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేసిన దుండగులు



**గంగాధర, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బోడ్ల శ్రీనివాస్ కుటుంబంతో కరీంనగర్‌లో నివసిస్తుండగా, ఆయన ఇంటిని అద్దెకు ఇచ్చారు. జూలై 8 ఉదయం అద్దెదారు విజయ్ సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న శ్రీనివాస్, ప్రధాన ద్వారం, అల్మిరా తాళాలు పగులగొట్టినట్లు గుర్తించారు. దుండగులు అల్మిరాలో ఉన్న బంగారు ఉంగరం 2 గ్రాములుతో పాటు అద్దెదారు విజయ్‌కు చెందిన పల్సర్ మోటార్‌సైకిల్ (టీఎస్ 02 ఎఫ్ జె 1298)ను అపహరించారు. ఫిర్యాదు మేరకు గంగాధర ఎస్సై వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమరుల స్థూప స్థల సాధన కమిటీ ఏర్పాటు




**హుస్నాబాద్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి భవనంలో జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. సిపిఐ, బీఆర్ఎస్, కాంగ్రెస్, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్న ఈ సమావేశంలో ఆక్రమించబడిన స్థూప స్థలాన్ని కాపాడుకోవడానికి "హుస్నాబాద్ అమరుల స్థూప స్థల సాధన కమిటీ"ని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా కవ్వ లక్ష్మారెడ్డి, కో--చైర్మన్‌లుగా గడిపె మల్లేష్, మహమ్మద్ అన్వర్, జెరిపోతుల ఆంజనేయులు, పశ్చిమట్ల రవీందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మేకల వీరన్న యాదవ్, కార్యదర్శులుగా గూడెం లక్ష్మి, తోడేటి రమేష్, బండి పుష్ప, జంగ విజయ, గజవెల్లి మురళి, పెట్టెం కుమారస్వామి, ప్రచార కార్యదర్శులుగా గాదెపాక రవి, డ్యాగల సారయ్య ఎంపికయ్యారు. కార్యనిర్వాహక సభ్యులుగా గాజాగిరి సత్యనారాయణ, నాంపల్లి సమ్మయ్య, పెద్ది నిర్మల, పూదరి రవీందర్, అయిలేని మల్లారెడ్డి, తిరుపతి నాయక్, వేల్పుల శ్రీనివాస్, కోహెడ కొమురయ్య, దండుగుల ఎల్లయ్య, గూడ పద్మ, గంబీరపు మధు, జనగామ రాజకుమార్, అందె స్వామి, నాగేల్లి లక్ష్మారెడ్డి, కనుకుంట్ల శంకర్, బత్తుల బాబు, కళ్యాణ్, ఆదరి శ్రీనివాస్, చుంచు కుమారస్వామి, అందె అశోక్, బేక్కంటి సంపత్, కోడిముంజ లక్ష్మణ్ ఎన్నికయ్యారు. అమరుల స్థూప స్థలాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా అన్ని పార్టీల భాగస్వామ్యంతో ఈ కమిటీ పనిచేయనుంది.

## ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలి








**హుస్నాబాద్/కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి గ్రామంలో ఎంపీడీవో సురేష్ అభివృద్ధి పనులను పరిశీలించి, స్పెషల్ ఇం టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ, సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనం, ఓపెన్ జిమ్, డంపింగ్ షెడ్‌లను పరిశీలించారు. సుల్తానాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ 4వ వార్డులో ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితా సర్వేను పరిశీలించారు. అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించి, తప్పుడు ఓట్లను తొలగించాలని సూచించారు. గంభీ రావుపేటలో బీజేపీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. పార్టీ బలోపేతం, ఓటరు నమోదు ప్రక్రియలపై చర్చిస్తూ, రాబోయే ఎన్నికల్లో విజయానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో 58, 66వ డివిజన్లలో ఎస్ఐఆర్ ఫారాలు అందరికీ అందేలా చూడాలని బిఆర్ఎస్ నాయకులు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఫారాలు అందించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమాలు ఓటు హక్కుల పరిరక్షణతో పాటు అభివృద్ధి పనులపై ప్రజల్లో అవగాహన కల్పించాయని నిర్వాహకులు తెలిపారు.

# ఆవోపా ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే, పోస్టల్ వర్కర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ కొల్లూరి రాధా, రమేష్, సూర శ్రీకర్, సత్య విద్యాసాగర్, పవన్ కుమార్‌లను సన్మానించారు. ఆర్థిక రంగంలో సేవలందిస్తున్న సి.ఏ. ఆదిత్య, శివకుమార్, అనిల్‌లను సత్కరించారు. పోస్టల్ ఉద్యోగులు నార్ల వేణుగోపాల్, మురికి సుదర్శన్, మురళీధర్‌లను శాలువాలతో సన్మానించారు. ఇటీవల పాలక మండళ్లలో నియమితులైన గంజి స్వరాజ్ బాబు, కొమురవెల్లి వెంకటేశం, కట్కూరి సుధాకర్, కొత్త ప్రకాష్ తదితరులను అభినందించారు. శ్రమశక్తి అవార్డు అందుకున్న కొండూరి శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా ఘనంగా సత్కరించారు. ఉద్యోగ విరమణ చేసిన ఆవోపా అధ్యక్షులు నలుమాసు సుదర్శనం--శారద దంపతులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర, జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న వృత్తులను గౌరవించడం ఆవోపా ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైయస్ఆర్ ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, "డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత. రైతు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ఆయన లక్ష్యం. ఉచిత విద్యుత్, రైతు రుణ సౌకర్యాలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు, 108 అంబులెన్స్, 104 ఆరోగ్య సేవలు, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు" అని కొనియాడారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేసి రాష్ట్రానికి విశేష సేవలందించిందని తెలిపారు. "వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రజల కోసం నిరంతరం శ్రమించిన నిజమైన ప్రజానాయకుడు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

## గురుకులాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు



**సిద్దిపేట, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలోని అన్ని గురుకులాల్లో కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. బుధవారం మిట్టపల్లి శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అన్నం, వెజిటేబుల్ బిర్యానీ, ఆలుగడ్డ--టమాటా కూర, ఫ్రైడ్ ఎగ్, సాంబారు, పెరుగు నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతిరోజూ కామన్ డైట్ మెనూను పాటిస్తూ విద్యార్థుల హాజరు మేరకు వంట సరుకులను వినియోగించాలని, ప్రతి భోజన ప్రక్రియను ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. వంటగది, డైనింగ్ హాల్ పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు--ఈగలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ హైమావతి సూచించారు.

## సెంట్రల్ వేర్‌హౌజ్ గోదాములను నివాస ప్రాంతాల నుంచి తరలించాలని డిమాండ్




**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగరంలోని గౌదాంగడ్డ ప్రాంతంలో ఉన్న సెంట్రల్ వేర్‌హౌజ్ గోదాములను నివాస ప్రాంతాల నుండి సుదూర ప్రాంతాలకు తరలించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు.బుధవారం ఆయన గోదాముల పరిసరాలను పరిశీలించి, నిల్వ ఉంచిన ధాన్యం నాణ్యతను పరిశీలించారు. భారీ వాహనాల రాకపోకల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, కాలుష్యం కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 1966లో పట్టణ శివారులో ఏర్పాటు చేసిన ఈ గోదాములు ఇప్పుడు దట్టమైన నివాస ప్రాంతాల మధ్య ఉండటం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, గోదాములను తరలించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన ఒమేగా హాస్పిటల్ చౌరస్తా



**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలోని ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ చౌరస్తా ప్రమాదాలకు కేంద్రంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కూడలి గుండా వాహనాలు అతి వేగంగా దూసుకుపోవడంతో స్కూల్ విద్యార్థులు, చిన్న పిల్లలు, ఆసుపత్రులకు వచ్చే రోగులు రోడ్డు దాటడం ప్రాణాంతకంగా మారిందని వారు తెలిపారు. తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు.ప్రాణనష్టం జరగకముందే ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పందించి ఈ చౌరస్తా వద్ద బారికేడ్లు లేదా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్కూల్ సిబ్బంది, ఆసుపత్రి యాజమాన్యాలు, కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజాభవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



**కరీంనగర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్ ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీసీసీ ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపాలు, మేడిగడ్డ దెబ్బతినడం, తుమ్మడిహట్టి వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ అవసరంపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధ ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై కూడా ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో చర్చ జరిగింది.

## వంగూరులో సోనియా, సీఎం రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం



**వంగూరు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసిన సందర్భంగా వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ యాదయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, హరీష్ రెడ్డి, జయప్రసాదరావు, నారాయణరెడ్డి, జనార్ధన్, మీసాల స్వామి, గఫూర్, యాదగిరిరావు, చంద్రశేఖర్, శ్రీను, వెంకట్ రెడ్డి, శేఖర్, దశరథం, గెలవయ్య, వెంకట్ గౌడ్, కమలాకర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారాల దుర్వాసనపై గ్రామస్తుల ఫిర్యాదు




**ఇబ్రహీంపట్నం, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో కోళ్ల ఫారాల నుంచి వ్యాపిస్తున్న దుర్వాసన, ఈగల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు బిజెపి మండల నాయకుడు నడికుడి కృష్ణతో కలిసి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -- సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. కోళ్ల ఫారాల వల్ల రైతులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు లైసెన్స్ తప్పనిసరి: కలెక్టర్ బి చంద్రశేఖర్




**నల్లగొండ ,జులై 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** జిల్లాలో పెంపుడు కుక్కలకు స్థానిక సంస్థల ద్వారా లైసెన్సులు తీసుకోవాలని కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీధి కుక్కలన్నింటికీ రేబిస్ నిరోధక టీకాలు వేయించాలన్నారు. పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, మున్సిపల్, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేసి వ్యాధుల అదుపునకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూజూనోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమనిజంతువుల నుండి మనుషులకు సంక్రమించే జూనోటిక్‌వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా పశువైద్య శాలలో జరిగిన ప్రత్యేక వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. వీధి కుక్కల జనాభాను అదుపు చేసేందుకు జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కల్వకుర్తి చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం



**కల్వకుర్తి, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలోని నాగర్‌కర్నూల్ చౌరస్తా వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరోకరి పరిస్థితి విషమంగా మారింది.వేముల అంతయ్య (60), భార్య అలివేల శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా రాత్రి 11:30 గంటల సమయంలో స్కూటీపై ఇంటికి వెళుతుండగా, మహబూబ్‌నగర్ రోడ్డువైపు నుంచి వచ్చిన బొలెరో వాహనం స్కూటీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంతయ్య అక్కడికక్కడే మృతి చెందగా, భార్య అలివేల తీవ్ర గాయాలతో హైదరాబాద్ కు తరలించారు.సమాచారం అందుకున్న కల్వకుర్తి పోలీసులు బొలెరో వాహనాన్ని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు




**సుల్తానాబాద్, ఆగస్టు 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పోటీతత్వాన్ని పెంచేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో హౌస్ ఎన్నికలు నిర్వహిస్తున్నామని సంస్థ అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ధ్రువ, లక్ష, తేజస్, సరస్ గ్రూపుల మధ్య పోటీలు జరిగి కెప్టెన్, వైస్ కెప్టెన్‌లను విద్యార్థులు సాధారణ ఎన్నికల మాదిరిగా ఓటు వేసి ఎన్నుకున్నారు. ఈ విధానం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు షాక్ కాంగ్రెస్‌లో భారీ చేరికలు




**రామడుగు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌కు చెందిన రామడుగు మండలం షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ, మాజీ సర్పంచ్ అశోక్‌తో పాటు వార్డు సభ్యులు కొత్త రమ్యకృష్ణ, పార్లపల్లి సురేష్, నరేష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొత్త అనిల్, పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధర ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వీరికి కండువాలు కప్పి ఆహ్వానించిన చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వీరి సేవలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాజా, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి అందించిన పోలీసులు



**కరీంనగర్ రూరల్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్‌కు చెందిన శ్రీ నరేష్ తన రెడ్‌మీ మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, హైదరాబాద్ ప్రాంతంలో మొబైల్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం ఫోన్‌ను యజమాని నరేష్‌కు అప్పగించారు.మొబైల్‌ను తిరిగి అందించినందుకు బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శాసనసభ కీలక కమిటీల్లో కవ్వంపల్లి సత్యనారాయణకు స్థానం



**మానకొండూర్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ శాసనసభకు సంబంధించిన పలు కీలక కమిటీల్లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు చోటు లభించింది.స్పీకర్ ఆదేశాల మేరకు పునర్వ్యవస్థీకరించిన కమిటీలలో ఆయనను సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ, ద్వేషపూరిత ప్రసంగాలు--ద్వేష నేరాల నిరోధక బిల్లు సెలెక్ట్ కమిటీలలో సభ్యునిగా నియమించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, వాటిని నిజాయితీగా నిర్వర్తిస్తానని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. కవ్వంపల్లికి కమిటీల్లో స్థానం దక్కడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మానకొండూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
గురువారం, జూలై 09, 2026



# సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీ కమలానంద భారతీ మహాస్వామి



మర్రిగూడ, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మర్రిగూడ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని బుధవారం శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు గన్నవరం పూజ్య శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ మహాస్వామి సందర్శించారు.ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేసిన మహాస్వామి మాట్లాడుతూ, "సనాతన ధర్మంలో శ్రీరాముడు మర్యాద పురుషోత్తముడిగా, ఆదర్శ మానవుడిగా, సాక్షాత్తు శ్రీమన్నారాయణ పూర్ణావతారంగా పూజించబడతాడు. సత్యం, ధర్మం, పితృవాక్య పరిపాలన, ఏకపత్నీవ్రతం వంటి ఉన్నతమైన మానవ విలువలను తన జీవితంలో ఆచరించి లోకానికి ఆదర్శంగా నిలిచాడు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి, ధర్మపత్ని గుమ్మకొండ రజిని, గ్రామ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, ఎల్.వి. శర్మ, పందుల రాములు గౌడ్, విజయ రామారావు, మిర్యాల రఘురాములు, పాల్వాయి జగత్ రెడ్డి, నల్ల యాదయ్య, కొలుకులపల్లి యాదయ్య, పగడాల లింగయ్య, అర్థం వేణు, చిలుకూరి ఇంద్రయ్య, పాట్లావత్ రాజేందర్ నాయక్, నల్ల శేఖర్ గౌడ్, బురుగు నాగరాజు గుప్త, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



యాచారం, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి (వైఎస్సార్) జయంతి సందర్భంగా యాచారం మండలం మేడ పల్లి నక్కర్త గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందుకూరి బాల్ రాజ్, ఉపాధ్యక్షులు జమ్మ గుండాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి జయంతి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ మాట్లాడుతూ -- ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటే శ్రీశైలం, ఉపసర్పంచ్ దేనిది మధుకర్ రెడ్డి, ఏవీజీ చైర్మన్ గణేష్, కాసా ఎట్టయ్య, వార్డ్ మెంబర్ మమత, ముచ్చర్ల ప్రకాష్, మక్కపెల్లి మహేష్, బూరె కుమార్, ఎరుకలి కృష్ణ, గోదాస్ రవీందర్, సంగే మధు, నల్లుల గణేష్, నల్లోళ్ల జగన్, గడ్డం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.

# వైఎస్ఆర్ సేవలు మరువలేనివి '

- పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ఆర్
- పేదల గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డిది చెరగని ముద్ర
- వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి
- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జులై 8 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) : స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరుపురాని నేతగా ప్రజల్లో నిలిచిపోయారని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చిన్నస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎగిదారని, పేదల కష్టాలను తెలుసుకొని వారి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చారని వివరించారు. వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో దర్శనమిస్తాయని, వారి ఆశయాలను అన్ని రాజకీయ పార్టీల నేతలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమంలో వైఎస్ఆర్‌కు ఎవరు సాటి లేరని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పథకాలు ప్రజలకు ఎంతగానో మేలు చేశాయని అన్నారు. పేదల పెన్నిధి వైఎస్సార్ అందరి మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధితో పాటు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ఆయన చేసిన సేవలు ఆమోగమని అన్నారు. ఇప్పటికీ ప్రజలలో మరువలేని నాయకుడిగా చిరస్థాయిగా ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి వైఎస్ఆర్ అన్నారు. పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. ముఖ్యంగా రైతులకు ఏక కాలంలోనే రుణమాఫీ చేసి వారి గుండెల్లో దేవునిలా ఆధరించబడుతున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, రుణమాఫీ,108, ఫీజు రీయింబర్సుమెంట్, ఆరోగ్యశ్రీ, పెన్షన్, ఉచిత వైద్యం ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్య విషయంలో కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరులో నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన మార్కు, మరేవ్వరికీ సాధ్యం కాదని కొనియాడారు. ప్రజలు ఆరాధించే గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆ మహానుభావుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తిప్పర్తి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయాలి: సిపిఎం



తిప్పర్తి, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్‌గ్రేడ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆయన తిప్పర్తి పీహెచ్‌సీని, హాస్టల్ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ -- పీహెచ్‌సీ పరిధిలోని 26 గ్రామ పంచాయతీలకు చెందిన 20 వేలకుపైగా ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు పెరుగుతున్న జనాభాకు ఏమాత్రం సరిపోవడం లేదని తెలిపారు.ఆస్పత్రి తాత్కాలికంగా బీసీ హాస్టల్ భవనాన్ని వినియోగిస్తున్న పరిస్థితి ఉందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే ఆస్పత్రిని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేస్తే స్పెషలిస్ట్ వైద్యులు, 24 గంటల అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, ల్యాబ్ సదుపాయాలు, పడకల సంఖ్య పెంపు, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీంతో ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు పొందగ లరన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తిప్పర్తి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మన్యం బిక్షం, కమిటీ సభ్యులు గండమల్ల రాములు, సంతోష్, శరత్ బాబు, రాంబాబు, ఎల్లయ్య, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ గడువు ఆగస్టు 30 వరకు పొడిగించాలి: సిపిఎం



నల్లగొండ, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):తెలంగాణలో జరుగుతున్న ఓటర్ల ఎన్యూమరేషన్ ('సర్') ప్రక్రియలో తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొన్న నేపథ్యంలో గడువును మరో నెల రోజులపాటు పొడిగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ డిమాండ్ చేశారు.బుధవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ -- ఇప్పటివరకు 30 శాతం మందికి ఫారాలు చేరలేదని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో ప్రజలు ఈ ప్రక్రియపై దృష్టి సారించడం కష్టమైందని తెలిపారు. బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు తిరిగి గ్రామాలకు చేరి ఫారాలు పొందడంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రజల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియపై సరైన అవగాహన లేకపోవడం వల్ల అనుమానాలు, అపోహలు పెరుగుతున్నాయని, బీఎల్వోలకు వివరాలు అందజేయడానికి మరింత సమయం అవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టి అపోహలను తొలగించాలని కోరారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, ఖమ్మంపాటి కోటేష్, పులిజాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ విగ్రహావిష్కరణ



నాగర్‌కర్నూల్, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు.రాష్ట్ర రవాణా ఒ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ -- రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలు, సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.వైఎస్సార్ చూపిన సేవా మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా--మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్యూమరేషన్ ఫారాలు నింపి ఆన్లైన్ చేయాలి: కమిషనర్



కల్వకుర్తి, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ పట్టణ ప్రజలను కోరారు.బుధవారం పట్టణ పరిధిలో పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తగిన వివరాలతో నింపి వెంటనే బూత్ లెవెల్ అధికారులకు అందజేయాలని సూచించారు. పట్టణంలోని బూత్ లెవెల్ అధికారులు సేకరించిన ఫారాలను ఆన్లైన్‌లో పొందుపరుస్తున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ -- ప్రజలందరూ సహకరించి తమ వివరాలను సమయానికి నమోదు చేయాలని, తద్వారా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ సూపర్వైజర్, బిఎల్వోలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ప్రభాకర్ రెడ్డి

**తలకొండపల్లి, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎద్దుల శంకర్ (శ్రీకాంత్) ముఖ్యమంత్రి బహిరంగ సభలో సొమ్మసిల్లి పడిపోవడంతో చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపతిలో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి బుధవారం శంకర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, తల్లి ఎద్దుల అంజమ్మను పరామర్శించి కుటుంబానికి ?10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ -- శంకర్ పార్టీ కోసం చేసిన సేవలు మరువలేనివని, ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, నరేందర్, శ్రీధర్ రెడ్డి, ఎన్నం వెంకటేశ్వర రెడ్డి, మట్ట అంజయ్య, చంద్రధన మాజీ ఎంపిటిసి రాములు, మచ్చేందర్, ఎద్దుల మహేష్, భాస్కర్, గౌస్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయి

**– మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**ఆమనగల్లు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుపేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ విశేషంగా కృషి చేశారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి మానయ్య, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మాజీ మండల అధ్యక్షుడు



జగన్, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, కొండల్ రెడ్డి, సర్పంచ్ ప్రశాంతి రవి, ఉపసర్పంచ్ సురేష్ నాయక్, బలరాం, ఎంగలి ప్రసాద్, పూసల సత్యం, శివాజీ, పులికంటి మైసయ్య, రాజ్యా నాయక్, ఒగ్గు మహేష్, ఆనంద్ నాయక్, మంగళపల్లి జగన్, రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, మల్లేష్ నాయక్, శ్రీధర్ నాయక్, మహేష్, నాజర్, ఫిరోజ్, శీను నాయక్, బొబ్బిలి గౌస్, సురేష్, అంజాత్, పూసల పరమేష్, తోట శీను, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**తెల్కపల్లి, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో కొత్త బస్టేషన్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం పాలెం గ్రామంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సబ్ స్టేషన్ ప్రారంభంతో పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. విద్యుత్ అంతరాయాలు తగ్గి వ్యవసాయం, గృహ, వాణిజ్య అవసరాలకు మెరుగైన సేవలు అందనున్నాయి. ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మంత్రి, విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, తరగతి గదులు వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం, భద్రత కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. ఆయన రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేతగా వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచి పోయారని కొనియాడారు. ఆయన ఆశయాలు, సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా--మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నూతన కాంగ్రెస్ అధ్యక్షులతో పార్టీ మరింత బలోపేతం

■ **మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్**

**ఆమనగల్లు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకూ బలోపేతమవుతోందన్నారు. అదే స్ఫూర్తితో ఆమనగల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలో పార్టీని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో అందరూ ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల, మున్సిపల్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి మానయ్య, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఖాదర్, డైరెక్టర్ శ్రీశైలం, మాజీ మండల



అధ్యక్షుడు జగన్, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ అనిత విజయ్ కొండల్ రెడ్డి, సర్పంచ్ ప్రశాంతి రవి, ఉపసర్పంచ్ సురేష్ నాయక్, బలరాం, ఎంగల్ ప్రసాద్, కృష్ణ నాయక్, పూసల సత్యం, శివాజీ, మైసయ్య, రాజ్యా నాయక్, ఒగ్గు మహేష్, ఆనంద్ నాయక్, మంగళపల్లి జగన్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఫరీద్, మల్లేష్ నాయక్, శ్రీధర్ నాయక్, మహేష్, నాజర్, ఫిరోజ్, శీను నాయక్, బొబ్బిలి గౌస్, సురేష్, అంజత్, పూసల పరమేష్, తోట శీను, పూసల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వరాల జల్లు..

■ **రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
■ **మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**
■ **ఆమనగల్లులో పాలాభిషేకం**

**ఆమనగల్లు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సన్న వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించడంతో పాటు ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా ఆమనగల్లులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. సన్న వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించడం, ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా నిధులను విడుదల చేయడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతాంగానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని రైతులు స్వాగతిస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమం కోసం



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి మానయ్య, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఖాదర్, డైరెక్టర్ శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షుడు జగన్, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ అనిత విజయ్ కొండల్ రెడ్డి, సర్పంచ్ ప్రశాంతి రవి, ఉపసర్పంచ్ సురేష్ నాయక్, ఎంగల్ ప్రసాద్, కృష్ణ నాయక్, పూసల సత్యం, శివాజీ, మైసయ్య, రాజ్యా నాయక్, ఒగ్గు మహేష్, ఆనంద్ నాయక్, బలరాం, మంగళపల్లి జగన్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఫరీద్, మల్లేష్ నాయక్, శ్రీధర్ నాయక్, మహేష్, నాజర్, ఫిరోజ్, శీను నాయక్, బొబ్బిలి గౌస్, సురేష్, అంజత్, పూసల పరమేష్, తోట శీను, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**ఎలిగేడు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతిని బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని నాయకులు పేర్కొన్నారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహానేతగా వైఎస్సార్‌ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# క్వింటాకు రూ.500 బోనస్‌కు రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి

**– ప్రాధాన్యత వరి రకాలు సాగు చేసిన వారికే అవకాశం**

**ఆమనగల్, జూలై 8 (బుధవారం) (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ప్రభుత్వం సన్న వరి సాగును ప్రోత్సహించేందుకు ప్రాధాన్యత వరి రకాలను సాగు చేసిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందజేయనున్న నేపథ్యంలో అర్హులైన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆమనగల్ మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆర్ఎన్ఆర్–15048 (తెలంగాణ సోనా), బీపీటీ–5204 (సాంబా మసూరి), కేఎన్ఎం–1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్–44,



కేఎన్ఎం–7715 వరి రకాలను సాగు చేసిన రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ల వద్ద తమ పంట వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదు చేసిన రైతుల వివరాలను ప్రభుత్వానికి పంపించడంతో ధాన్యం కొనుగోలు సమయంలో బోనస్ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని పేర్కొన్నారు. నమోదు చేయించుకోని రైతులకు బోనస్ వర్తించదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆమనగల్ మండలంలోని పలు విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ సందర్శించి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి, డీలర్లకు తగిన సూచనలు చేశారు. ప్రాధాన్యత వరి రకాలు సాగు చేసిన రైతులందరూ ఆలస్యం చేయకుండా వెంటనే నమోదు చేసుకుని ప్రభుత్వ బోనస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
గురువారం, జూలై 09, 2026



# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు వేగం

- 98 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి
- ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ జనార్ధన్ రెడ్డి



**ఆమనగల్లు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. జూన్ 25 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 16,967 మంది ఓటర్లలో ఇప్పటికే 98 శాతం మందికి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. బుధవారం కల్వకుర్తి ఆర్డీఓ, ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) జనార్ధన్ రెడ్డి ఆమనగల్ మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో బీఎల్ఓలు, ఫారాల నింపడంలో సహకరించే ఉపాధ్యాయులతో సమావేశమై ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా పూరించే విధానంపై దిశానిర్దేశం చేశారు. ఫారాల పూరణపై సిబ్బంది అడిగిన సందేహాలను నివృత్తి చేసి, ప్రతి అర్హ ఓటరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. నేటి నుంచి అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఫారమ్ ఫిల్లింగ్ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఓటర్లు తమ వివరాలను జాగ్రత్తగా పరిశీలించి ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాలో ఖచ్చితమైన వివరాలు నమోదు కావాలంటే ప్రతి ఓటరు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగస్వామి కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, ఏఈఆర్ఓ, ఎంఆర్వో మహమ్మద్ ఫయూమ్ ఖాద్రీ, మండల విద్యాధికారి పాండు, స్పెషల్ ఆఫీసర్ అనిత, ఇన్‌చార్జ్ మేనేజర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయం: సర్పంచ్ రమాదేవి



**ఎలిగేడు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయమని సర్పంచ్ మద్దెల రమాదేవి--సంపత్ అన్నారు. ర్యాకల్దేవుపల్లి గ్రామంలో సానిటేషన్ కార్యక్రమంలో భాగంగా గత కొన్నేళ్లుగా డ్రైనేజీ చెత్త, చెదారం, మట్టితో పూర్తిగా మూసుకుపోయి నీటి ప్రవాహం ఆగిపోవడంతో మురుగునీరు నిల్వై ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ కూలీలను పెట్టి డ్రైనేజీని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ -- గతంలో జరిగిన ఇలాంటి తప్పిదాలు ఇకపై జరగకుండా గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు పాటుపడతామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. అశోక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**ఆమనగల్లు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, రూ.2 బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, గృహ పథకాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నంతకాలం ప్రజల కోసమే పనిచేసి, పదవి నుంచి దూరమైన తర్వాత కూడా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడని అన్నారు. అనంతరం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మైనారిటీ మండల అధ్యక్షుడు ఆరిఫ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, చిత్తరంజన్, వెంకటయ్య, డేవిడ్, మల్లేష్, రాజేందర్, శ్రీను, పురుషోత్తం, సురేష్, కిరణ్, యాదయ్య, గణేష్, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు 1,500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు





**బనగానపల్లె, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ నెల 9వ తేదీ బనగానపల్లెలో నిర్వహించనున్న "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమానికి విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సుమారు 1,500 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎనిమిది సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఉన్నతాధికారులు, సరిపడా సిబ్బందిని నియమించారు. బనగానపల్లెలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, ఐపీఎస్ బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులతో సమావేశమై భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ, సమన్వయంపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, విధుల్లో పాల్గొనే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తతతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ రూట్ భద్రత, సభా ప్రాంగణ భద్రత, జనసంచారం నియంత్రణ వంటి అంశాల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెలిప్యాడ్, సభా వేదిక, తాసిల్దార్ కార్యాలయం, కార్యకర్తల సమావేశ వేదిక వంటి కీలక ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని ఎస్పీ సునీల్ షోరాణ్ స్పష్టం చేశారు. అప్పగించిన పాయింట్లలో సమయానికి చేరుకుని ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు శాఖకు చెందిన అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ద

# పేదల కంటి వెలుగుకు భరోసాగా సుంకిరెడ్డి మెగా కంటి వైద్య శిబిరం

- ఐదు రోజుల్లో 4,300 మందికి సేవలు..
- 64 మందికి ఉచిత శుక్లాల శస్త్రచికిత్సలు




**ఆమనగల్లు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో తలకొండపల్లిలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ శంకర నేత్రాలయ వైద్య బృందం నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష ఆదరణ పొందుతోంది. బుధవారం ఐదవ రోజుకు చేరుకున్న ఈ శిబిరంలో వేలాది మంది గ్రామీణ ప్రజలు ఉచిత కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. శిబిరాన్ని తలకొండపల్లి ఎస్ఐ శేఖర్ సందర్శించి ఏర్పాట్లు, వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడం గొప్ప సామాజిక సేవ అని కొనియాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కంటి పరీక్షలు, ఉచిత కంటి అద్దాలు, శుక్లాల శస్త్రచికిత్సలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సేవలో భాగంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరంతరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. శిబిరం ప్రారంభమైన ఐదు రోజుల్లో 4,300 మందికిపైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 2,520 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 1,618 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, 142 మందిని శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఇప్పటికే రెండు రోజుల వ్యవధిలో 64 మంది రోగులకు విజయవంతంగా శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఐదవ రోజు ఒక్కరోజే 1,100 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా, 710 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 440 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. మరో 30 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ వరకు ఉచిత కంటి పరీక్షలు, 12వ తేదీ వరకు శుక్లాల శస్త్రచికిత్సలు కొనసాగుతాయని తెలిపారు. తలకొండపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు విజయ్ కుమార్, రఘు, యాదయ్య, మల్లేష్, శ్రీపతి, శేఖర్, శివ కాకి, భాస్కర్, సాయి కిరణ్, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ డే మీల్స్‌లో నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పట్టణంలోని గాంధీ మెమోరియల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను శాసనసభ్యుడు గిత్త జయసూర్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మిడ్ డే మీల్స్‌లో నిర్దేశిత నాణ్యత పాటించడం లేదని గుర్తించిన ఆయన ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. భోజనం వడ్డించి ఆహార నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటి చర్యలు చేపట్టాలి: కలెక్టర్



**నల్లగొండ, జూలై 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యా లయంలో ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ -- వర్షపాతం తక్కువగా ఉండే పరిస్థితుల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు నిర్ణీత సమయాల్లో నీరు అందించాలని, ఆ సమయాలను ముందుగానే కాలనీ వాసులకు తెలియ జేయాలని ఆదేశించారు. నీటి పైపులైన్లలో లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రతి వారం తాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, రిజర్వాయర్ల చుట్టూ భద్రతా చర్యలలో భాగంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు .అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి పానగల్లు ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. లైనింగ్ పనుల కారణంగా నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా వారం రోజులపాటు పనులను నిలిపివేయాలని, అవసరమైన మేర నీటి నిల్వలు నిండిన తర్వాత తిరిగి పనులు ప్రారంభించుకోవాలని కలెక్టర్ తెలిపారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, ఈఈ నెహ్రూ నాయక్, ఎస్ఈ నాగేశ్వరరావు, జాన్ నాయక్, మున్సిపల్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు, ఇంజనీర్లు హాజరయ్యారు.

# ఘనంగా వైఎస్సార్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ



**నంద్యాల, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల జిల్లా కేంద్రంలోని శ్రీనివాస సెంటర్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానుల సమక్షంలో జరిగింది. ముందుగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నివాసం నుండి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీగా బయలుదేరి శ్రీనివాస సెంటర్ చేరుకున్నారు. అనంతరం నేతలంతా కలిసి విగ్రహానికి గజమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ -- మహానేత విగ్రహ ఆవిష్కరణకు అశేష జనవాహిని తరలిరావడమే ఆయనపై ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమని అన్నారు. వైఎస్సార్ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మరువలేదని, అదే మార్గంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ -- గతంలో విగ్రహాన్ని తొలగించిన కుట్రలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "కుట్రలు పన్ని మహానేత విగ్రహాన్ని తీసేయగలిగారేమో కానీ ప్రజల గుండెల్లో ఉన్న రాజన్నను ఎవ్వరూ చెరపలేరు" అని వ్యాఖ్యానించారు. 2009లో మరణించిన నేతకు 2026లో కూడా ఇంతమంది అభిమానులు ఉన్నారంటే ఆయన ఎంత గొప్ప నాయకుడో అర్థమవుతుందని అన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రతో పార్టీ మరోసారి ప్రజల్లో విశేష ఆదరణ పొందుతుందని, నంద్యాల నుంచే విజయప్రస్థానం మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు, పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పట్టణ ప్రజల చిరకాల వాంఛగా ఉన్న రోడ్డు డివైడింగ్, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -- టిడిపి ప్రభుత్వ కాలంలో నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, అయితే పట్టణంలో సీసీ రోడ్ల తప్ప గత ప్రభుత్వం చేసిన పనుల దాఖలాలు లేవని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి శ్లోక స్కూల్ వరకు రూ.3 కోట్ల వ్యయంతో రోడ్డు డివైడింగ్, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిందని తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత నందికొట్కూరు పట్టణం మరింత అందంగా, కాంతులీనుతూ కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిందితులను తహసీల్దార్ ఎదుట హాజరుపరచిన పోలీసులు

**కరీంనగర్ రూరల్, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అక్రమ ఇసుక రవాణా, గంజాయి కేసుల్లో నిందితులను తహసీల్దార్ ఎదుట హాజరుపరచినట్లు పోలీసులు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు మరియు గంజాయి కేసులో నిందితుడు బట్టి శివను ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. ఇకపై ఇలాంటి నేరాలకు పాల్పడితే ట్రాక్టర్లను సీజ్ చేసి రూ.1 లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గంజాయి కేసులో నిందితుడైన బట్టి శివకు కూడా భవిష్యత్తులో మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు పాల్పడితే రూ.1 లక్ష జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించి, బాండ్‌పై విడుదల చేశారు. ఈ సందర్భంగా గట్టు సంపత్, ఒత్తూరి మధూకర్, కుంభం వెంకటేశ్, వరికొప్పుల అంజనేయులు, వరికొప్పుల తిరుపతి, బట్టి శివలను తహసీల్దార్ ముందు హాజరుపరిచారు.




# లోక్ అదాలత్ విజయవంతానికి సమీక్ష సమావేశం




**నందికొట్కూరు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** :జూలై 11న నందికొట్కూరు పట్టణంలోని కోర్టులో జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి ఎ. శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జి వీ. దివ్య పోలీసు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జిలు మాట్లాడుతూ -- రాజీ అయ్యే క్రిమినల్ తగాదాలలో ఇరుపక్షాలతో మాట్లాడి, రాజీ అయ్యే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇరుపక్షాల కోసం ముందస్తు లోక్ అదాలత్ బెంచులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, నందికొట్కూరు పరిసర ప్రాంతాల కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# సీఎం సభలో అస్వస్థతతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం

- **గట్టు ఇప్పలపల్లిలో ఏదుల శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు పొంగులేటి, వాకిటి ఎమ్మెల్యే కసిరెడ్డి**

**ఆమనగల్లు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో అస్వస్థతకు గురై మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఏదుల శంకర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన శంకర్ కుటుంబాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ నెల 4న మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞత సభలో పాల్గొన్న ఏదుల శంకర్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రులు, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.5 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, శంకర్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం సేవలందించిన నాయకుడి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.




# 42వ బూత్‌లో ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన



**నందికొట్కూరు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పట్టణంలోని బి.ఎన్.ఆర్ నగర్ సచివాలయం పరిధిలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్ఐఆర్) సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా 42వ బూత్ పరిధిలోని బి.ఆర్.ఆర్ నగర్లో టిడిపి ఇన్‌చార్జి గోవర్ధనగిరి, వార్డు అధ్యక్షుడు దూదేకుల కుమార్ ప్రత్యేక ఓటర్ జాబితాను పరిశీలించారు. ప్రజల వివరాలను సక్రమంగా నమోదు చేసి, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కీళ్ల క్షీణత సమస్య ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. ఏం చేయాలి..?

నేలపై కాళ్లు మడిచి కూర్చోవడం, స్క్వాట్ చేయడం, మెట్లు ఎక్కడం లేదా దిగడం, ఎక్కువసేపు కూర్చున్న తర్వాత లేవడం, వంగి షూల లేసులు కట్టుకోవడం వంటి రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది కలుగుతోందా? చాలామంది వీటిని వయసు పెరగడం వల్ల వచ్చే సాధారణ సమస్యలుగా భావించి పట్టించుకోరు. అయితే ఇవి కీళ్ల క్షీణత (జాయింట్ డిజెనరేషన్) ప్రారంభ సంకేతాలు అవుతాయని ఆర్థోపెడిక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 40 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు వారిలో ఈ సమస్యలు పెరుగుతున్నట్లు వారు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం, గతంలో వృద్ధాప్యంలో ఎక్కువగా కనిపించే మోకాళ్ల నొప్పి, వెన్నునొప్పి, కీళ్ల కదలికలు తగ్గడం వంటి సమస్యలు ఇప్పుడు మధ్యవయసు వారిలో కూడా సాధార ణమ వుతున్నాయి. కీళ్ల క్షీణత ఒక్కసారిగా తీవ్రమైన నొప్పితో ప్రారంభం కాదు. మొదట్లో స్వల్ప బిగుతు, కదలికల్లో అసౌకర్యం వంటి లక్షణాలతో నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. చాల ామంది వీటిని బిజీ జీవనశైలి, వ్యాయామం లేకపోవడం లేదా వయసు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేస్తారని నిపుణులు పేర్కొంటున్నారు. ఏయే లక్షణాలు కనిపిస్తాయి..కీళ్ల క్షీణతకు సంబంధించిన ప్రారంభ హెచ్చరిక సంకేతాల్లో నేలపై కాళ్లు



మడిచి కూర్చోవడం లేదా స్క్వాట్ చేయడం కష్టంగా అనిపించడం, మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు నొప్పి రావడం, ఉదయం నిద్రలేచిన వెంటనే లేదా ఎక్కువసేపు కూర్చున్న తర్వాత కీళ్లు బిగుసుకుపోవడం, శరీర కదలికల్లో వశ్యత తగ్గడం, కీళ్ల చుట్టూ అప్పుడప్పుడు వాపు కనిపించడం, కదిలేటప్పుడు కీళ్లలో రాపిడి లేదా క్లిక్ శబ్దం వినిపించడం వంటి లక్షణాలు ఉంటాయని నిపుణులు వివరిస్తున్నారు. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తూ కొనసాగితే వాటిని నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు సూచిస్తున్నారు. చాలామంది రోజువారీ పనులు చేయలేనంతగా నొప్పి పెరిగిన తర్వాత మాత్రమే వైద్యులను సంప్రదిస్తారని, అయితే ప్రారంభ దశలోనే సమస్యను గుర్తిస్తే కీళ్ల పనితీరును కాపాడుకోవడంతోపాటు మరింత క్షీణతను నివారించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. శస్త్ర చికిత్స అవసరమా..మోకాళ్ల నొప్పి లేదా కీళ్లు అరిగిపోవడం అంటే చివరికి తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయించుకోవాల్సిందే అనే అభిప్రాయం సరైనది కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రారంభ దశలోనే సమస్యను గుర్తిస్తే ఫిజియోథెరపీ, కండరాలను బలపరిచే వ్యాయామాలు, బరువు నియంత్రణ, జీవనశైలిలో మార్పులు వంటి చికిత్సలతో చాలా వరకు కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు వివరిస్తున్నారు. నొప్పి భరించలేనంత వరకు వేచి ఉండటం చాలా మంది చేసే పెద్ద తప్పిదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కీళ్లలో అసౌకర్యం, బిగుతు లేదా కదలికల్లో ఇబ్బందులు నిరంతరంగా కనిపిస్తే ఆలస్యం చే యకుండా వైద్యులను సంప్రదించడం ద్వారా చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉండటంతోపాటు ఎక్కువకాలం చురుకుగా, స్వతంత్రంగా జీవించే అవకాశం సూచిస్తున్నారు.

# బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు శిక్షణ విజయవంతం




**నందికొట్కూరు, జూలై 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మ్యాజిక్ బస్సు భాగస్వా మ్యం తో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జూన్ 29న ప్రారంభమైన ఈ 10 రోజుల శిక్షణ జూలై 8న విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో మల్టీ నేషనల్ కంపెనీలకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. కళాశాల నుండి 50 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ముస్తాక్ మాట్లాడుతూ -- ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు ఈ నెల చివర్లోనే మల్టీ నేషనల్ కంపెనీలు కళాశాలలో ప్లేస్‌మెంట్ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.ఎన్. సత్యనారాయణ, డైరెక్టర్లు సరళ దేవి, రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ జి.ఎం. మన్సూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.